Digital, tmedia.net.in

# టీ-మీడియా

మెయిన్ ఎడిషన్

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక : 275
పేజీలు : 3

ఆదివారం 03.05.2026

GSTIN: 36FDKPS1308P1ZX | Analytics ID: UA-194163459
Domain ID : DC7812B9B3101414BB98847D724E48B3A-IN

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ



టీ - మీడియా
T-MEDIA (Contact Number +918919710365)
న్యూస్ వెబ్‌సైట్స్ అపలోడింగ్
లో అపలోడింగ్
ఈ - పేపర్ అప లోడింగ్
వీడియోలు, వైబ్‌సైట్ లింకులు గ్రూప్స్‌లో పోస్టులు
డిజిటల్ మీడియా గా ధరఖాస్తు చేయడం
ఉపన్యాసాలకు పాయింట్లు | ప్రెస్ నోట్స్ | ప్రత్యేక సంచికలు | యాడ్ డిజైన్స్ | పేజ్ మేకింగ్
MAMILLA GUDEM, ఖమ్మం
8919710365 | 7382990365 | 8500459365




## ఈ నెల 4న తెలంగాణ కేబినెట్ భేటీ

- కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశ

**టీ మీడియా ,మే 2, హైదరాబాద్ బ్యూరో :** రాష్ట్ర మంత్రివర్గం ఎల్లుండి సమావేశం కానుంది. సచివాలయంలో ఈ నెల 4వ తేదీన మధ్యాహ్నం 3 గంటలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ భేటీ జరగనుంది. తుమ్మిడిహెట్టి బ్యారేజీపై కేబినెట్ చర్చించనున్నట్లు తెలుస్తోంది. ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టులో భాగంగా తుమ్మిడిహెట్టి వద్ద 150 మీటర్ల ఎత్తులో బ్యారేజీ నిర్మించి శ్రీపాద ఎల్లంపల్లికి నీటిని తరలించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల నిర్వహించిన సమావేశంలో నిర్ణయించారు.

### కీలక నిర్ణయాలు తీసుకునే ఛాన్స్

తుమ్మిడిహెట్టి నుంచి ఎల్లంపల్లికి నీటిని తరలించేందుకు నాలుగు మార్గాలు ప్రతిపాదనలో ఉన్నాయి. వీటిపై కేబినెట్? చర్చించి, నిర్ణయం తీసుకొనే అవకాశం ఉంది. ఉద్యోగులు, ఫించనర్ల సమస్యలు, డిమాండ్లపై మంత్రి మండలి చర్చించనున్నట్లుగా తెలుస్తోంది. ఉద్యోగులు, పింఛనర్ల పెండింగ్ బిల్లులు 100 రోజుల్లో క్లియర్ చేయాలని భావిస్తున్న ప్రభుత్వం, అందుకు సంబంధించిన కార్యాచరణపై కేబినెట్ భేటీలో నిర్ణయం తీసుకోనుంది. పెండింగ్ డీఏలు, ప్రభుత్వం నగదు రహిత చికిత్సలపై మంత్రివర్గ సమావేశంలో చర్చించే అవకాశం ఉంది. ప్రభుత్వంలో ఆర్టీసీ ఉద్యోగుల విలీనం, కొత్త ఆసరా ఫించన్లు, తెలంగాణ ఉద్యమకారుల కోసం కార్యక్రమాలు, ఇందిరమ్మ బీమా పథకం తదితర అంశాలపై కూడా నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉందని సమాచారం.

### కీలక నిర్ణయాలు ఇవే

ఇటీవల జరిగిన సమావేశంలో ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాలకు నామినేట్ పద్ధతిన పాలక వర్గాలను నియమించేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. గచ్చిబౌలి స్టేడియాన్ని పీపీపీ పద్ధతిలో అభివృద్ధి చేయాలని కేబినెట్ నిర్ణయించింది. అదే విధంగా ఉద్యోగులకు సంబంధించిన రిటైర్మెంట్ బెనిఫిట్స్ సహా పలు కీలక అంశాలపై ఇటీవల జరిగిన కేబినెట్ భేటీలో నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే.

## బీమా రంగంలో 100 శాతం

# విదేశీ పెట్టుబడులు

- నోటిఫికేషన్ విడుదల చేసిన కేంద్ర ఆర్థిక శాఖ
- రాష్ట్రపతి ఆమోద ముద్రతో చట్టంగా

**టీ మీడియా, మే 2, ఢిల్లీ బ్యూరో :** బీమా రంగంలో ఆటోమేటిక్ రూట్ కింద 100 శాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల (ఎఫ్?డీఐ)ను అనుమతిస్తూ కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ శనివారం నోటిఫికేషన్ విడుదల చేసింది.విదేశీ మారక ద్రవ్య నిర్వహణ నిబంధనలు (రుణేతర సాధనాలు), 2026 (రెండో సవరణ) ప్రకారం, బీమా కంపెనీలు, బ్రోకర్లతో సహా మధ్యవర్తిత్వ సంస్థల్లో ఆటోమేటిక్ రూట్ ద్వారా 100 శాతం విదేశీ పెట్టుబడులకు అనుమతి ఉంటుంది. అయితే ప్రభుత్వ రంగ బీమా సంస్థ అయిన లైఫ్ ఇన్సూరెన్స్? కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎల్?ఐసీ)లో మాత్రం ఈ విదేశీ పెట్టుబడుల పరిమితిని 20 శాతంగా ఉంచారు.ఇంతకు ముందు బీమా రంగంలో ఎఫ్?డీఐ పరిమితి 74 శాతం మాత్రమే ఉండేది. దానిని ఆటోమేటిక్ రూట్ కింద 100 శాతానికి పెంచాలని కేంద్రం నిర్ణయించింది. ఇందుకోసం 2025 డిసెంబర్?లో పార్లమెంట్ 'సబ్?కా బీమా సబ్?కీ రక్ష బిల్లు, 2025'ను ఆమోదించింది. దీనికి రాష్ట్రపతి ఆమోదం లభించడంతో చట్టంగా మారింది. 2026 ఫిబ్రవరిలో వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వశాఖ పరిధిలోని డిపార్ట్?మెంట్ ఫర్ ప్రమోషన్ ఆఫ్? ఇండస్ట్రీ అండ్? ఇంటర్నల్ ట్రేడ్? (డీపీఐఐటీ) బీమా రంగంలో 100 శాతం ఎఫ్?డీఐని నోటిఫై చేసింది.

### నోటిఫికేషన్ ప్రకారం

బీమా రంగంలో విదేశీ పెట్టుబడులు కచ్చితంగా 'బీమా చట్టం, 1938'లోని నిబంధనలకు లోబడి ఉండాలి. అలాగే, విదేశీ పెట్టుబడులు స్వీకరించే కంపెనీలు, ఇన్సూరెన్స్? సంబంధిత కార్యకలాపాలు నిర్వహించడానికి, భారత బీమా నియంత్రణ, అభివృద్ధి సంస్థ (ఐఆర్?డీఏఐ) నుంచి అవసరమైన లైసెన్సులు లేదా అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలి. అంతేకాదు సదరు బీమా కంపెనీలో ఛైర్మన్?, మేనేజింగ్ డైరెక్టర్,?సీఈఓ లాంటి కీలక పదవుల్లో కనీసం ఒక్కరైనా భారతీయ పౌరుడు ఉండాలని నిబంధనలు విధించారు.ఎల్?ఐసీ విషయానికి వస్తే, విదేశీ పెట్టుబడులు అనేవి 'లైఫ్ ఇన్సూరెన్స్? కార్పొరేషన్ చట్టం, 1956'లోని నిబంధనలకు లోబడి ఉండాలి. అలాగే బీమా చట్టం, 1938లోని సెక్షన్ 43 ప్రకారం ఎల్?ఐసీకి వర్తించే ఇతర నిబంధనలను కచ్చితంగా లోబడి ఉండాలని నోటిఫికేషన్?లో పేర్కొన్నారు.

### కేంద్రం లక్ష్యం ఇదే!

కేంద్ర ప్రభుత్వం దేశంలో బీమా వ్యాప్తిని పెంచడం, ప్రీమియం ధరలను తగ్గించడం, ఉద్యోగ అవకాశాలు మెరుగుపరచడమే లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకు అనుగుణంగా బీమా రంగంలో ఎఫ్?డీఐ పరిమితిని 75 శాతం నుంచి 100 శాతానికి పెంచుతూ చట్టసవరణ చేయాలని నిర్ణయించింది. అయితే ఈ బిల్లును మరింత పరిశీలన కోసం పార్లమెంటరీ కమిటీకి పంపాలన్న ప్రతిపక్షాల డిమాండ్?తోపాటు, వారు ప్రతిపాదించిన




సవరణలను ప్రభుత్వం తిరస్కరించింది. ఈ బిల్లుపై చర్చ సందర్భంగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ సవరణల వల్ల బీమా రంగంలోకి విదేశీ కంపెనీ మరింత మూలధనాన్ని తీసుకువస్తాయని అన్నారు. అంతేకాదు ఎఫ్?డీఐ పరిమితి పెంపు వల్ల మరిన్ని విదేశీ కంపెనీలు భారత మార్కెట్లోకి వస్తాయని తెలిపారు. గతంలో జాయింట్? వెంచర్ భాగస్వాములు దొరకని కంపెనీలకు ఇది ఒక గొప్ప అవకాశమని ఆమె పేర్కొన్నారు. కంపెనీల సంఖ్య పెరగడం వల్ల పోటీ పెరుగుతుందని, తద్వారా ప్రీమియం ధరలు తగ్గుతాయని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. పార్లమెంట్ ఉభయ సభలు ఆమోదించి పంపిన ఈ బిల్లుకు రాష్ట్రపతి ఆమోద ముద్ర వేయడంతో ఇది చట్టంగా మారింది.పెన్షన్ రంగంలోనూ కీలక సంస్కరణకు కేంద్ర ప్రభుత్వం యోచిస్తోంది. ఈ రంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి (ఎఫ్‌డీఐ) పరిమితిని 100 శాతానికి పెంచాలని సర్కారు భావిస్తోంది. ఈ మేరకు ప్రతిపాదనతో కూడిన బిల్లును వచ్చే (జులై లేదా ఆగస్టు) పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లోనే ప్రభుత్వం ప్రవేశపెట్టే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి.

## ఇరాన్ శాంతి ప్రతిపాదనలపై

# ట్రంప్ అసంతృప్తి

- మళ్లీ యుద్ధం జరిగే ఛాన్స్



**టీ మీడియా ,మే 2 , ఢిల్లీ బ్యూరో :** పశ్చిమాసియాలో ప్రస్తుతం కాల్పుల విరమణ కొనసాగుతున్నప్పటికీ, ఉద్రిక్తతలు ఏమాత్రం తగ్గడం లేదు. అమెరికాతో మళ్లీ యుద్ధం మొదలయ్యే అవకాశం ఉందని ఇరాన్?కు చెందిన ఓ సీనియర్ సైనికాధికారి శనివారం తెలిపారు. ఇరాన్ తాజాగా పంపిన చర్చల ప్రతిపాదనపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్? ట్రంప్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన కొన్ని గంటలకే ఇరాన్ సైనికాధికారి నుంచి ఈ ప్రకటన వెలువడడం గమనార్హం. వాస్తవానికి ఇరాన్ గురువారం సాయంత్రం తన ముసాయిదా ప్రతిపాదనలను మధ్యవర్తిత్వం వహిస్తున్న పాకిస్థాన్?కు అందజేసింది. అయితే అందులోని అంశాలను ఇరాన్ అధికారిక మీడియా వెల్లడించలేదు.ఈ నేపథ్యంలోనే, అమెరికాతో ఇరాన్ చేస్తున్న యుద్ధం మళ్లీ తీవ్రరూపం దాల్చే అవకాశం ఉందని ఖాటం అల్?-అన్బియా సెంట్రల్ హెడ్? క్వార్టర్స్ డిప్యూటీ ఇన్?స్పెక్టర్? సర్దార్ అసదీ పేర్కొన్నారు. ప్రస్తుతం ఇరుదేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కొనసాగుతున్నప్పటికీ, అది అత్యంత బలహీనంగా ఉందని ఆయన పేర్కొన్నారు. అమెరికా ఎలాంటి ఒప్పందాలకు, నిబంధనలకు కట్టుబడి ఉండదని అసదీ విమర్శించారు.అమెరికా అధికారుల చర్యలు, ప్రకటనలు కేవలం మీడియా ప్రచారం కోసమే. చమురు ధరలు పడిపోకుండా చూసుకోవడం సహా, తమకు తాము సృష్టించుకున్న గందరగోళం నుంచి బయటపడడమే వారి ప్రధాన లక్ష్యం. అమెరికన్ల నుంచి ఎదురయ్యే ఎలాంటి దాడులనైనా, మూర్ఖపు చర్యలనైనా ఎదుర్కొనేందుకు మా సాయుధ దళాలు సర్వసన్నద్ధంగా ఉన్నాయి' అని సర్దార్ అసదీ స్పష్టం చేశారు.

### అమెరికా సైనిక స్థావరాలకు భారీ నష్టం!

మరోవైపు, గల్ఫ్ ప్రాంతంలోని వివిధ దేశాల్లో ఉన్న అమెరికా సైనిక స్థావరాలకు ఇరాన్ ఊహించని స్థాయిలో నష్టం కలిగించిందని సీఎన్ఎస్ పరిశోధనాత్మక నివేదిక వెల్లడించింది. కువైట్‌లోని క్యాంప్ బ్యూరింగ్‌లో ఒకప్పుడు అమెరికాకు చెందిన సైనిక కేంద్రం ఉండేది. ఇది గల్ఫ్‌లోనే అతిపెద్ద అమెరికా సైనిక స్థావరం కావడం గమనార్హం. అయితే అది నేడు ఇరాన్? దెబ్బకు పూర్తిగా ఖాళీ అయిపోయింది. ఇరాన్ ప్రయోగించిన క్షిపణులు, డ్రోన్ల దాడిలో ఈ స్థావరం తీవ్రంగా దెబ్బతిన్నట్లు సీఎన్?ఎన్ పేర్కొంది. అమెరికా, ఇజ్రాయెల్ కలిసి ఇరాన్ రక్షణ సామర్థ్యాలపై దాడులు చేస్తున్నప్పటికీ, ఇరాన్? దాదాపు ఎనిమిది దేశాల్లోని కనీసం 16 అమెరికా సైనిక స్థావరాలను, సైనిక వ్యవస్థలను ధ్వంసం చేసింది. సీఎన్?ఎన్? నివేదిక ప్రకారం, ఈ గల్ఫ్? ప్రాంతంలోని మెజారిటీ అమెరికా సైనిక స్థావరాలు దెబ్బతిన్నాయి. వాటిలో కొన్ని పూర్తిగా ఉపయోగించలేని స్థితికి చేరుకున్నాయి.

### ఇరాన్ ఆదాయానికి గండి

కాగా, ఒమన్ గల్ఫ్?, పరిసర సముద్ర మార్గాల్లో అమెరికా విధిస్తున్న ఆంక్షల వల్ల ఇరాన్? దాదాపు 4.8 బిలియన్ డాలర్ల మేర చమురు ఆదాయాన్ని కోల్పోయినట్లు యాక్సియోస్? వార్తా సంస్థ పేర్కొంది. పెంటగాన్ అంచనాల ప్రకారం, అమెరికా అమలు చేస్తున్న ఆపరేషన్ల వల్ల టెహ్రాన్?పై ఆర్థిక ఒత్తిడి గణనీయంగా పెరిగింది. ముఖ్యంగా చమురు వాణిజ్యంపై అమెరికా ఆంక్షలు విధించడంతో ఇరాన్?కు దక్కాల్సిన సుమారు 5 బిలియన్ డాలర్ల ఆదాయం నిలిచిపోయిందని రక్షణ శాఖ అంచనా వేస్తోంది. ప్రపంచ చమురు రవాణాలో కీలకమైన హర్మూజ్? జలసంధి వద్ద ఉద్రిక్తతలు కొనసాగుతున్న నేపథ్యంలో ఈ నివేదిక వెలువడడం ప్రాధాన్యత సంతరించుకుంది.

### ఇరాన్‌కు టోల్ కడితే ఆంక్షలు విధిస్తాం!

మరోవైపు, హర్మూజ్? జలసంధి గుండా ప్రయాణించే నౌకల నుంచి ఇరాన్ టోల్ వసూలు చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో తాజా యూఎస్? ట్రెజరీ శాఖ కీలక హెచ్చరికలు చేసింది. ఇరాన్?కు టోల్? ఛార్జీలు చెల్లించే షిప్పింగ్ సంస్థలపై ఆంక్షలు విధిస్తామని పేర్కొంది. అంతేకాదు ఇరాన్? సైన్యానికి మద్దతు ఇచ్చే వారిపై కూడా చర్యలు తీసుకోవడానికి వెనుకాడమని స్పష్టం చేసింది. ఫిబ్రవరి చివరిలో అమెరికా, ఇజ్రాయెల్? వర్సెస్ ఇరాన్? మధ్య ప్రారంభమైన యుద్ధం, ఏప్రిల్ 8 నుంచి తాత్కాలికంగా నిలిచిపోయింది. తాత్కాలిక కాల్పుల విరమణ ఒప్పందం కుదరడమే ఇందుకు కారణం. కానీ ఇరుదేశాల మధ్య ఇప్పటి వరకు శాంతి ఒప్పందం ఇంకా కుదరలేదు. పైగా ఇప్పుడు మళ్లీ యుద్ధం ప్రారంభమ్యయే సూచనలు కనిపిస్తుండడం గమనార్హం.

# రికార్డు స్థాయిలో పెరిగిన జీఎస్టీ ఆదాయం

- వృద్ధిరేటులో తెలంగాణకు రెండో స్థానం





**టీ మీడియా ,మే 2, హైదరాబాద్ బ్యూరో :** తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులకు సానుకూల వాతావరణం, ఆర్థిక కార్యకలాపాలు పుంజుకోవడంతో పన్నుల వసూళ్లు పెరిగి ఖజానాకు కాసుల వర్షం కురుస్తోంది. ఆదాయం పెంపునకు రాష్ట్ర సర్కారు చేపడుతున్న చర్యలు సత్ఫలితాలను ఇస్తున్నాయి. అలాగే ప్రజలపై అదనంగా పన్నులు పెంచకుండానే పన్నుల శాఖలు భారీగా ఆదాయం పెంచుతున్నాయి. రాష్ట్ర చరిత్రలోనే వస్తు, సేవల పన్ను ద్వారా ఆదాయం అత్యధికంగా రికార్డు స్థాయిలో గత నెల ఏప్రిల్?లో రూ.4,621 కోట్లు సమకూరాయి. గత సంవత్సరం 2025 ఏప్రిల్?లో వచ్చిన ఆదాయంతో పోలిస్తే 35 శాతం వృద్ధి నమోదైంది. రాష్ట్రంలో నమోదైన అత్యధిక నెలవారీ వసూళ్లు ఇవే కావడం గమనార్హం.

### మొదటి స్థానంలో ఉన్న కర్ణాటక 14.5 శాతం వృద్ధిని సాధించింది.

సీజీఎస్టీ, ఐజీఎస్టీ, ఎస్?జీఎస్టీ కలిపి గత నెలలో రూ.7,181 కోట్ల ఆదాయం తెలంగాణలో వచ్చింది. దీంతో ఈ విభాగంలో రాష్ట్ర 12.6 శాతం వృద్ధిని నమోదు చేసి దేశవ్యాప్తంగా రెండో స్థానంలో నిలిచింది.ఇక జీఎస్టీతోపాటు పెట్రోల్?, మద్యంపై వ్యాట్?, వృత్తి పన్ను కలిపి ఏప్రిల్?లో మొత్తం రూ.7,570 కోట్లకు చేరడంతో మరో రికార్డు నమోదైంది. గత సంవత్సరం ఏప్రిల్?తో పోలిస్తే ఇది 22 శాతం అధికంగా ఉంది.

అక్రమాలపై అధ్యయనానికి 12 బృందాలు

జీఎస్టీ వసూళ్ల ప్రక్రియను మరింత పటిష్ఠం చేయడానికి రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖ అంతర్గతంగా పలు మార్పులు చేపడుతోంది. ప్రతి ఏడాది అత్యంత ఎక్కువ జీఎస్టీ చెల్లించే వ్యాపార సంస్థలపై పర్యవేక్షణ కోసం ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసింది. మరోవైపు పన్ను ఎగవేతదారులను పట్టుకుని వసూళ్లు పెంచడానికి ఆయా రంగాల్లో ఆదాయాన్ని మెరుగుపరచడానికి విభాగాలవారీగా మొత్తం 12 అధ్యయన బృందాలను వాణిజ్య పన్నుల శాఖ ఏర్పాటు చేసింది.నకిలీ బిల్లుల దాఖలు, ఇన్?పుట్? ట్యాక్స్? క్రెడిట్? (ఐటీసీ) పేరుతో అక్రమాలు, వార్షిక వ్యాపార టర్నోవర్? తక్కువగా చూపించడం వంటి వాటితో ఆదాయం ఎక్కువగా పెరగడం లేదు. ఈ మేరుకు 12 రకాల రంగాల్లో పన్ను చెల్లించే వస్తువులు, సేవలను రెండు విభాగాలుగా విభజించి దానిపై వసూళ్లు ఎలా ఉన్నాయి? పెంచాలంటే ఏం చేయాలో సిఫార్సు చేయడానికి అధ్యయన బృందాలను ఏర్పాటు చేశారు. ఈ టీంలు ఇచ్చే సమగ్ర నివేదికలకు డేటా ఎనలిటిక్స్? విభాగం తుదిరూపు ఇచ్చి శాఖ వెబ్?సైట్?లో పెడుతుంది.

### ఏప్రిల్? నెలలో కోట్ల మేర వసూళ్లు

దేశంలో స్థూల వస్తు, సేవల పన్ను వసూళ్లు రికార్డు స్థాయిలో నమోదయ్యాయి. ఏప్రిల్? నెలకు గానూ 8.7 శాతం వృద్ధితో రూ.2.43 లక్షల కోట్ల మేర వసూళ్ల అయ్యాయి. దేశీయంగా విక్రయాలు పెరగడం, దిగుమతుల కారణంగా పన్ను వసూళ్లు ఈ స్థాయిలో పెరిగినట్లు సర్కారు గణాంకాలను బట్టి అర్థమవుతోంది. 2025 ఏప్రిల్?లో రూ.2.37 లక్షల కోట్లు వసూలయ్యాయి. ఏప్రిల్? నెలలో కూడా జీఎస్టీ వసూళ్లు రూ.2 లక్షల కోట్లు దాటిన సంగతి తెలిసిన విషయమే.అంతర్జాతీయంగా అనిశ్చిత పరిస్థితులు ఉన్నప్పటికీ కొత్త ఆర్థిక సంవత్సరం ప్రారంభ నెల కావడమా ఈ వసూళ్లకు ఓ కారణంగా కనిపిస్తోంది. 2025 ఏప్రిల్? నెలలో కూడా ఇదే తీరులో ఉంది. ఇక రిఫండ్ల సర్దుబాటు అనంతరం గత నెలకు నికరంగా జీఎస్టీ వసూళ్లు రూ.2.11 లక్షల కోట్లుగా ఉన్నాయి. దేశీయంగా విక్రయాల ద్వారా 4.3 శాతం వృద్ధితో రూ.1.85 లక్షల కోట్ల మేర జీఎస్టీ ఆదాయం సమకూర్చగా దిగుమతుల రూపంలో 25.8 శాతం వృద్ధితో రూ.53,861 కోట్ల వసూళ్లు నమోదయ్యాయి.

## విజయ్ ఫ్యాన్స్‌కు నిరాశ

- గంటల తరబడి వేచి ఉన్న అభిమానులు



**టీ మీడియా, మే 2, చెన్నై:** తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన కొద్ది రోజులకే, ఎగ్జిట్ పోల్ ఫలితాలు వెలువడనున్న నేపథ్యంలో శనివారం నాడు నాగపట్టణం జిల్లాలోని వేలాంకణి చర్చికి జరగాల్సిన తన పర్యటనను టి వి కె నాయకుడు విజయ్ రద్దు చేసుకోవడంతో, వేలాది మంది అభిమానులు నిరాశకు గురయ్యారు. ఏప్రిల్ 23న జరిగిన తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల అనంతరం వెంటనే, నటుడిగా ఉండి రాజకీయాల్లోకి అడుగుపెట్టిన ఆ నాయకుడు వరుసగా పలు పుణ్యక్షేత్రాలను సందర్శించారు.ఆయన తిరుచెందూరులోని మురుగన్ ఆలయాన్ని, షిర్డీ సాయిబాబా ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా, 'బసిలికా ఆఫ్ అవర్ లేడీ ఆఫ్ గుడ్ హెల్త్'కు ప్రసిద్ధి చెందిన వేలన్‌కాని అనే ప్రముఖ క్రైస్తవ పుణ్యక్షేత్రాన్ని శనివారం తెల్లవారుజామున సందర్శించాలని విజయ్ పర్యటన ఫిక్స్ అయింది. తమ స్టార్‌ను ఒక్కసారి చూడటానికి వేలన్‌కాని చర్చి లోపల, చుట్టుపక్కల వేలాది మంది విజయ్ అభిమానులు గుమిగూడారు. అయితే, ఆయన అక్కడికి రాలేదు.

# సిరిసిల్ల వాసుల పార్థివదేహాలకు

-కేటీఆర్ నివాళులు



**టీ మీడియా ,మే 2 , హైదరాబాద్ :** హైదరాబాద్‌లోని శంషాబాద్ వద్ద ఓఆర్‌ఆర్‌పై జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన ఆరుగురు సిరిసిల్ల వాసుల పార్థివ దేహాలకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నివాళులర్పించారు. ఉస్మానియా జనరల్ హాస్పిటల్ మార్చురీ వద్ద ఆయన నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబసభ్యులను పరామర్శించారు. వారికి ధైర్యం చెప్పారు.వివరాల్లోకి వెళ్తే.. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని సర్దార్‌నగర్‌కు చెందిన బొల్లి శివకుమార్ (40), బొల్లి లాస్య (35) దంపతులకు కూతురు రిషిక (8) ఉన్నారు. వీరు హైదరాబాద్ సనత్‌నగర్‌లో నివాసం ఉంటున్నారు. శివకుమార్ ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తుండగా, లాస్య సివిల్‌సప్లై శాఖలో ప్రభుత్వ ఉద్యోగిగా పనిచేస్తున్నారు. వేసవి సెలవులు కావడంతో సిరిసిల్లలో ఉంటున్న శివకుమార్ సోదరి కోడం తేజశ్రీ (శ్వేత) (36), భర్త శ్రీనివాస్ (41), పిల్లలు కృష్ణచంద్ర (14), మాధవ్ (11)తో కలిసి గురువారం హైదరాబాద్‌కు వెళ్లారు. శుక్రవారం రెండు కుటుంబాలు యాదగిరిగుట్ట, స్వర్ణగిరిలో దైవదర్శనానికి వెళ్లాయి. తిరుగు ప్రయాణంలో సాయంత్రం 4 గంటల ప్రాంతంలో శంషాబాద్ ఓఆర్‌ఆర్‌పై 16వ ఎగ్జిట్ వద్ద ఆగి ఉన్న లారీని వీరు ప్రయాణిస్తున్న కారు అతివేగంగా ఢీకొన్నది. దీంతో కారు లారీలో ఇరుక్కొని నుజ్జునుజ్జయింది. అక్కడికక్కడే ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. కారులో నుంచి మృతదేహాలను అతికష్టం మీద వెలికితీశారు.ఈ ప్రమాదంలో శివకుమార్, లాస్య, శ్రీనివాస్, చిన్నారులు రిషిక, కృష్ణచంద్ర, మాధవ్ మృత్యువాతపడ్డారు. కోడం తేజశ్రీ(శ్వేత) చావు బతుకుల్లో ఉండగా హైదరాబాద్ ఉస్మానియా దవాఖానకు తరలించారు. అనంతరం కిమ్స్‌కు తరలించారు. మృతుల్లో ముగ్గురు చిన్నారులు ఉన్నారు. సిరిసిల్లకు చెందిన బీఆర్ఎస్ నాయకుడు బొల్లి రామ్మోహన్ సోదరుడు బొల్లి రాజు కొడుకు, కోడలు, అల్లుడి కుటుంబాలు మృత్యువాతపడటంతో తీవ్ర విషాదం నెలకొన్నది. విషయం తెలుసుకున్న శంషాబాద్ డీసీపీ యోగేశ్‌గౌతం ఘటనాస్థలానికి చేరుకున్నారు. డ్రైవింగ్ చేస్తున్న వ్యక్తి అలసిపోయి రెప్పవాల్చడంతో వేగంగా వెళ్లి కారు ఆగి ఉన్న లారీని ఢీకొట్టి ఉంటుందని డీసీపీ వెల్లడించారు. దర్యాప్తులో ప్రమాదానికి గల కారణాలు తెలుస్తాయని చెప్పారు. సూర్యాపేట నుంచి నూకల లోడ్‌తో నంద్యాలకు వెళ్తుండగా లారీపై ఉన్న తాడిపత్రి సరిగాలేకపోవడంతో, సరిచేసేందుకు పక్కకు ఆపుకొన్నట్టు డ్రైవర్ శ్రీనివాస్ తెలిపారు. తాను డ్రైవింగ్ సీట్‌లోనే ఉన్నానని, క్లీనర్ లారీపైకి ఎక్కి తాడిపత్రి సరిచేస్తుండగా వెనుక నుంచి వేగంగా వచ్చిన కారు.. లారీని ఢీకొట్టిందని వెల్లడించారు.

# వెజ్ బిర్యానీ రూ.200

- తిరుమలలో దోచుకుంటున్న
- జనతా క్యాంటీన్లు




**టీ మీడియా ,మే 2 , తిరుపతి :** సామాన్య భక్తులకు తక్కువ ధరకు ఆహారం అందించాలన్న టీటీడీ లక్ష్యం జనతా క్యాంటీన్ల వద్ద నీరుగారుతోంది. తక్కువ అద్దెకే కేటాయించినా నిర్వాహకులు మాత్రం పెద్ద క్యాంటీన్లు, ఏపీ టూరిజం హోటళ్లకంటే ఎక్కువ ధరలు వసూలు చేస్తూ భక్తులను దోచుకుంటున్నారు. తిరుమలకు వచ్చే భక్తులకు టీటీడీ ఆధ్వర్యంలో ఉచిత అన్నప్రసాదాలు పెద్దఎత్తున అందిస్తోంది. అయితే నచ్చిన ఆహారం కోసం కొందరు బిగ్ క్యాంటీన్లు, జనతా క్యాంటీన్లు, ఫాస్ట్‌ఫుడ్ కేంద్రాలకు వెళుంటారు. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో తిరుమల హోటళ్లలో ధరలు భారీగా పెంచడంతో భక్తులు ఇబ్బంది పడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక టీటీడీ ధర్మకర్తల మండలి సదుద్దేశంతో బిగ్, జనతా క్యాంటీన్ల అద్దెలను తగ్గించింది. నాణ్యమైన ఆహారాన్ని తక్కువ ధరకు అందించాలని నిర్దేశించింది. ఇందులో భాగంగా 5 జనతా క్యాంటీన్లకు అనుమతించి రూ. 3 లక్షల నుంచి రూ. 4 లక్షల లోపు అద్దెను ఖరారు చేసింది.

### ధరల్లో భారీ వ్యత్యాసం

ఎస్ఎంసీ ఏరియాలోని ఓ జనతా హోటల్ ధరలు చూస్తే భక్తులు హడలిపోవాల్సిందే. 2 ఇడ్లీలు రూ. 40, 2 వడలు రూ. 70, పన్నీర్ దోశ రూ. 110, సాధారణ దోశ రూ. 60 నుంచి రూ. 110, సౌత్ ఇండియన్ భోజనం రూ. 220, పిల్లలకు రూ. 160, వెజ్ బిర్యానీ రూ. 200, పెరుగన్నం రూ. 95, స్టార్టర్స్ రూ. 150 నుంచి రూ. 250 వరకు వసూలు చేస్తున్నారు. మిల్క్ షేక్స్ రూ. 100 తక్కువ లేవు. వీటిపై పన్నులు అదనం. శ్రీఅన్నమయ్య భవనంలోని ఏపీ టూరిజం హోటల్ నెలకు రూ. 5 లక్షల వరకు అద్దె చెల్లిస్తోంది. అక్కడ రెండు ఇడ్లీలు రూ. 25, వడ రూ. 40, దోశ రూ. 50 నుంచి రూ. 120, సౌత్ ఇండియన్ భోజనం రూ. 150, పిల్లలకు రూ. 95, వెజ్ బిర్యానీ రూ. 150గా ఉంది. ఎక్కువ అద్దె చెల్లించే పెద్ద క్యాంటీన్‌కంటే తక్కువ అద్దెకు నడుస్తున్న జనతా హోటళ్లలో ధరలు అధికంగా ఉండడంపై భక్తులు మండిపడుతున్నారు.

### త్వరలో ధరలు ఖరారు

జనతా క్యాంటీన్లలో ధరల పట్టికను ఇంకా ఖరారు చేయలేదని టీటీడీ ఎస్టేట్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు తెలిపారు. తిరుపతిలోని ఇండియన్ కలినరి అకాడమీ ద్వారా అధ్యయనం చేయించి ధరలు నిర్ణయించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు ఆయన తెలిపారు. త్వరలోనే వారు ధరలు నిర్ణయిస్తారని అన్నారు. టీటీడీ అదనపు ఈవో వెంకయ్యచౌదరి క్యాంటీన్ల యజమానులతో చర్చించినట్లు ఆయన పేర్కొన్నారు. నిబంధనల మేరకు హోటళ్లు నడపాలని, అప్పటివరకు ధరలు తగ్గించాలని సూచించినట్లు వివరించారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకుంటామని టీటీడీ ఎస్టేట్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు తెలిపారు.

# ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవ శుభాకాంక్షలు

**-పలుస శంకర్ గౌడ్**



**టీ మీడియా, మే 2, వనపర్తి బ్యూరో :** ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం మే 3న జరుపుకుంటామని సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షులు పలుస శంకర్ గౌడ్ తెలిపారు. 1993లో ఐక్యరాజ్యసమితి ఈ దినోత్సవాన్ని అధికారికంగా ప్రకటించిందని, 1991లో నమీబియాలోని విండ్‌హోక్‌లో జరిగిన సమావేశంలో పత్రికా స్వేచ్ఛకు మద్దతుగా వెలువడిన ప్రకటనకు గుర్తుగా ఈ రోజును ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. పత్రికా స్వేచ్ఛ అంటే ప్రభుత్వం లేదా ఇతర శక్తుల ఒత్తిడి లేకుండా, భయభ్రాంతులు లేకుండా వార్తలను సేకరించి ప్రజలకు చేరవేయడం అని ఆయన వివరించారు. ప్రజాస్వామ్యంలో పత్రికలు కీలక పాత్ర పోషిస్తాయని, నిజాలను వెలుగులోకి తీసుకురావడం, అధికారులను ప్రశ్నించడం, సమాజంలో జరిగే అన్యాయాలను బయటపెట్టడం పత్రికల బాధ్యత అని అన్నారు.
స్వేచ్ఛాయుతంగా పనిచేసే పత్రికలు లేకుండా ప్రజాస్వామ్యం నిలవదని, ప్రజలకు నిజాలు తెలిసినప్పుడే సరైన నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం పెరుగుతుందని తెలిపారు. కుంభకోణాలు, అక్రమాలు వెలుగులోకి రావడంలో పత్రికల పాత్ర ముఖ్యమని, బాధితుల గొంతును ప్రపంచానికి వినిపించేది కూడా పత్రికలేనని చెప్పారు. ప్రస్తుతం జర్నలిస్టులపై దాడులు, బెదిరింపులు, సెన్సార్‌షిప్, ఫేక్ న్యూస్ వంటి సమస్యలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కొన్ని దేశాల్లో నిజం రాసినందుకు జర్నలిస్టులు జైలుకు వెళ్తున్న పరిస్థితులు ఉన్నాయని పేర్కొన్నారు. డిజిటల్ యుగంలో తప్పుడు సమాచారం వేగంగా వ్యాపిస్తోందని హెచ్చరించారు. పత్రికా స్వేచ్ఛను కాపాడటం కేవలం జర్నలిస్టుల బాధ్యత మాత్రమే కాదని, ప్రజలందరూ నిజమైన వార్తలను గుర్తించి చదవాలని, ఫేక్ న్యూస్‌ను నిరాకరించాలని సూచించారు. నిజాయితీగా పనిచేసే జర్నలిస్టులకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. పత్రికా స్వేచ్ఛ సమాజ స్వేచ్ఛకు ప్రతీక అని, ప్రజల పక్షాన నిలబడే ప్రతి జర్నలిస్టుకు ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# క్రీడల్లో డిఫెన్స్ అకాడమీ విద్యార్థుల ప్రతిభ

**టీ మీడియా, మే 2, వనపర్తి బ్యూరో :** ఏప్రిల్ 27, 28 తేదీలలో పంజాబ్ రాష్ట్రంలోని అమృత్‌సర్‌లో యూత్ అండ్ స్పోర్ట్స్ డెవలప్మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి క్రీడా పోటీలలో తెలంగాణ జట్టుకు ప్రాతినిధ్యం వహించిన వనపర్తి డిఫెన్స్ అకాడమీ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఈ పోటీలలో అకాడమీకి చెందిన ఎడ్ల బన్నీ, బండ శ్రీహరి, ఈ. దేవి శ్రీ ప్రసాద్, శివరాములు (గద్వాల), బార్ల శివ (వనపర్తి), ఉడుత కేదార్నాథ్ (సంగినేనిపల్లి, వనపర్తి) పాల్గొని అత్యుత్తమ ప్రదర్శనతో మొదటి బహుమతి సాధించారు. విజయం సాధించిన విద్యార్థులను అకాడమీ యాజమాన్యం ఉడుత రాముడు, శేఖర్ శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, 2026 ఫిబ్రవరి 6న ప్రారంభమైన వనపర్తి డిఫెన్స్ అకాడమీ తక్కువ సమయంలోనే ఆరుగురు విద్యార్థులు జాతీయ స్థాయికి ఎంపిక కావడం గర్వకారణమని తెలిపారు. పేద విద్యార్థుల కలలను నిజం చేయడమే లక్ష్యంగా అకాడమీ పనిచేస్తుందని, ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్ శిక్షణతో పాటు క్రీడల్లో కూడా శిక్షణ అందిస్తున్నామని పేర్కొన్నారు. రాత




పరీక్షలు, గ్రౌండ్ ట్రైనింగ్‌ను ఉచితంగా అందిస్తున్నామని, వసతి కోసం మాత్రమే ఫీజు వసూలు చేస్తున్నామని తెలిపారు. అకాడమీలో పరిమితంగా 60 మంది విద్యార్థులకు మాత్రమే అవకాశం ఉండటంతో ఆసక్తి గల యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని యాజమాన్యం సూచించింది.

# ఇండ్లు, రేషన్ కార్డులు కెసిఆర్ ఇవ్వలే

- ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి



**టీ మీడియా, మే 2, దేవరకద్ర :** దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలోని శ్రీనివాస గార్డెన్స్‌లో నిర్వహించిన ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ సమావేశంలో దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. గత ప్రభుత్వం రూ. 8 లక్షల కోట్ల అప్పులు చేసి, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేదని ఆయన ఆరోపించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ. 2 లక్షల రుణమాఫీ, రూ. 500కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ. 10 లక్షల ఆరోగ్యశ్రీ, సన్న బియ్యం పంపిణీ వంటి పథకాలు అమల్లో ఉన్నాయని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల మంజూరులో పారదర్శకత పాటిస్తున్నామని, ఎలాంటి పైరవీలకు తావు లేకుండా అర్హులైన వారందరికి అందిస్తున్నామని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదని విమర్శించారు. దేవరకద్ర నియోజకవర్గంలో 3,500 ఇండ్లు మంజూరు చేయగా, అందులో సుమారు 2,300 ఇండ్ల నిర్మాణం పూర్తయిందని, మిగిలినవి నిర్మాణ దశలో ఉన్నాయని చెప్పారు. త్వరలోనే రెండో విడత ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని తెలిపారు. రాష్ట్రంలో ఏడాదికి రూ. 13 వేల కోట్లు వెచ్చించి తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం అందిస్తున్నామని, ఇది దేశంలో ఎక్కడా లేని విధంగా అమలవుతోందని అన్నారు. ముఖ్యమంత్రి నాయకత్వంలో మహిళల సాధికారతకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని, రాష్ట్రంలోని కోటి మంది మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసే లక్ష్యంతో పలు పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. అనంతరం అడ్డాకుల, మూసాపేట్, భూత్పూర్ మండలాలకు చెందిన అంగన్‌వాడీ వర్కర్లకు మొబైల్ ఫోన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులకు అన్యాయం చేస్తే ఊరుకోం

- చిట్టెం రామ్మోహన్ రెడ్డి



**టీ మీడియా, మే 2, ఆత్మకూరు:** వడ్ల కొనుగోలు విషయంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందని ఆరోపిస్తూ ఆత్మకూరులో రైతుల పక్షాన బి.ఆర్.ఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మక్తల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఆత్మకూరు మండలంలోని గాంధీ చౌరస్తా వద్ద నిర్వహించిన ఈ ధర్నాలో మాట్లాడుతూ ఆయన, కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సమస్యలను పట్టించుకోవడంలో విఫలమైందని విమర్శించారు. రైతుల నుండి వడ్లు కొనుగోలు చేయడంలో నిర్లక్ష్యం వహించడం వల్ల వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. రైతులకు అన్యాయం చేస్తే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుంది" అని హెచ్చరించారుఅనంతరం ఎంఆర్ఓ కార్యాలయ సిబ్బందికి వినతిపత్రం అందజేసి, రైతులకు న్యాయం చేయాలని కోరారు. సమస్యలు పరిష్కరించకపోతే మళ్లీ నిరసనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండలానికి చెందిన రైతులు, బి.ఆర్.ఎస్ ,మున్సిపల్ , మండల నాయకులు పాల్గొన్నారు.



## ఆంజనేయస్వామి ప్రతిష్ఠాపనకు ఆహ్వానాలు అందజేత

**టీ మీడియా, మే 2, పెబ్బేరు:** వనపర్తి జిల్లా పెబ్బేరు మండల పరిధిలోని తోమాలపల్లి గ్రామంలో మే 7, 8, 9 తేదీల్లో నిర్వహించనున్న అభయ ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన, గరుడ స్తంభ స్థాపన, బొడ్రాయి పండుగ కార్యక్రమాలకు గ్రామస్థులు ఆహ్వాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డిని కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. అలాగే రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ , డీసీసీ అధ్యక్షులు శివసేనారెడ్డిని కూడా కలిసి ముఖ్య అతిథులుగా హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమం మూడు రోజుల పాటు నిర్వహించనున్నట్లు గ్రామస్థులు తెలిపారు. వేడుకలలో భాగంగా శాంతి హోమం, విగ్రహ ప్రతిష్ఠాపన, గరుడ స్తంభ స్థాపన వంటి పూజా కార్యక్రమాలు జరుగనున్నాయి. బొడ్రాయి పండుగ సందర్భంగా ఇంటింటా ఆడపడుచులు, అల్లుళ్లతో గ్రామం పండుగ వాతావరణంలో ముస్తాబవుతుందని పేర్కొన్నారు.

## పెళ్లి వేడుకలకు పుస్తె-మెట్టెల కానుక

- తిరుమల మహేష్



**టీ మీడియా, మే 2, వనపర్తి బ్యూరో:** సామాజిక సేవను తన బాధ్యతగా భావిస్తూ నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తున్న టి.ఎస్ డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ తిరుమల మహేష్ మరోసారి తన ఉదారతను చాటుకున్నారు. కులమతాలకు అతీతంగా పేదరికాన్ని మాత్రమే ప్రాతిపదికగా తీసుకుని సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్న ఆయన, ఇప్పటివరకు వివిధ వర్గాలకు చెందిన సుమారు 27 మంది ఆడబిడ్డల వివాహాలకు మంగళప్రదమైన 'పుస్తె' (బంగారు తాళిబొట్టు), 'వెండి మెట్టెలను' కానుకగా అందజేశారు. తాజాగా వనపర్తి జిల్లా నాగవరం గ్రామానికి చెందిన పసుపుల ఆనంద్--సుజాత దంపతుల కుమార్తె అపూర్వ వివాహ వేడుకలో కూడా పుస్తె, మెట్టెలను అందజేసి ఆ కుటుంబానికి భరోసానిచ్చారు. ఈ సందర్భంగా వనపర్తి పట్టణ నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు అశ్విని చంద్రకుమార్ మాట్లాడుతూ, తిరుమల మహేష్ కులమతాలకు అతీతంగా నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా అధ్యక్షులు అశ్విని రమేష్, జిల్లా గౌరవ అధ్యక్షులు మాందాపూర్ కృష్ణయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకుంట నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- చైర్మన్ కొత్తకాపు శివసేనారెడ్డి



**టీ మీడియా, మే 2, వనపర్తి బ్యూరో :** ప్రజాపాలన ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ కొత్తకాపు శివసేనారెడ్డి అన్నారు. శనివారం వనపర్తి పట్టణంలోని దాచా లక్ష్మయ్య ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన "ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి, స్థానిక ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, జెడ్పీ సీఈవో యాదయ్య, వనపర్తి మున్సిపల్ చైర్‌పర్సన్ మాధవి, మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించి, తెలంగాణ గీతం ఆలపించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి సందేశాన్ని చదివి వినిపించారు. శివసేనారెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించడం అధికారుల బాధ్యత అని పేర్కొన్నారు. . మహిళల కోసం ప్రభుత్వం మహిళా సంఘాలకు రూ. 14 కోట్ల వడ్డీరహిత రుణాలు అందిస్తున్నట్లు తెలిపారు. గ్రామస్థాయిలో అధికారులు, రైతులను నేరుగా కలుసుకుని ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా కుటుంబ బీమా పథకం అమలుకు చర్యలు కొనసాగుతున్నాయని, అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్ల ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సుబ్రహ్మణ్యం, వనపర్తి మున్సిపల్ వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, పెబ్బేరు మున్సిపల్ వైస్ చైర్మన్ సుమిత్ర, మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ ప్రమోదిని, సీపీవో హరికృష్ణ, డీఆర్డీఓ ఉమాదేవి, జిల్లా స్థాయి అధికారులు, కౌన్సిలర్లు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## స్పెషల్ వీక్లీ ఎక్స్‌ప్రెస్ రెగ్యులర్‌గా మార్పు

**-కరీంనగర్ టు తిరుపతి ప్రయాణం సులభం**

**టీ మీడియా, మే 2, కరీంనగర్ :** కరీంనగర్ జిల్లా వాసులకు ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన తిరుపతితో అనుసంధానం మరింత పెరిగింది. ప్రస్తుత నాందేడ్-తిరుచానూర్ వీక్లీ స్పెషల్ ఎక్స్‌ప్రెస్ ఈ నెల 9వ తేదీ నుంచి రెగ్యులర్ రైలుగా రానుంది. ఈ మేరకు దక్షిణ మధ్య రైల్వే అధికారులు తాజాగా ఉత్తర్వులు జారీ చేశారు. ప్రధాని మోదీ తెలంగాణ పర్యటన నేపథ్యంలో అధికారులు ఉత్తర్వులు వెలువరించారు. దీంతో పాటు నాందేడ్-ధర్మవరం స్పెషల్ ట్రైన్ క్రమబద్ధీకరణ ఉత్తర్వులు కూడా త్వరలో వెలువడనున్నాయి. ఇప్పటికే కరీంనగర్-తిరుపతి బై వీక్లీ ఎక్స్‌ప్రెస్ అందుబాటులో ఉండగా, తాజాగా మరో రెగ్యులర్ రైలు కూడా అందుబాటులోకి వచ్చింది.



పెద్దపల్లి, రామగుండం నుంచి తిరుపతి వెళ్లేందుకు కూడా పలు రైళ్లు అందుబాటులో ఉన్నాయి.

### గతంలో ప్రహసనమే

గతంలో ఉమ్మడి కరీంనగర్? జిల్లా వాసులు తిరుపతికి వెళ్లాలంటే ఒక సాహసం అనే చెప్పాలి. రెండు రైళ్లు మారితే తప్పా అక్కడికి చేరే పరిస్థితి ఉండేది కాదు. అప్పట్లో కేరళ ఎక్స్?ప్రెస్? కూడా తిరుపతికి వెళ్లేది కాదు. దీంతో ఉమ్మడి జిల్లా వాసులు గూడురు లేదా రేణిగుంట వరకు రైళ్లో వెళ్లి, అక్కడి నుంచి తిరుపతికి వెళ్లేవారు. కానీ ఇప్పుడు అలా లేదు. పరిస్థితులు మారాయి. రామగుండం నుంచి ప్రతి సోమ, గురు, శనివారాల్లో నడిచే ఏపీ సంపర్క్ క్రాంతి, బుధవారం నడిచే హిమ్‌సాగర్‌తో పాటు ప్రతిరోజు నడిచే కేరళ ఎక్స్?ప్రెస్? అందుబాటులో ఉన్నాయి. పెద్దపల్లి నుంచి కరీంనగర్?-తిరుపతి (ఆదివారం, గురువారం), నాందేడ్?-తిరుపతి (శనివారం), నాందేడ్?-ధర్మవరం (శుక్రవారం), రక్సల్?-తిరుపతి (శుక్ర), లాల్?కాన్?-కేఎస్సార్? బెంగళూరు (ఆదివారం) నడుస్తున్నాయి.

#### ఈ 5 స్టేషన్‌లలో హాల్టింగ్

నాందేడ్?-తిరుచానూర్? (17633) ఎక్స్?ప్రెస్? ప్రతి శనివారం సాయంత్రం 4.45 గంటలకు నాందేడ్?లో బయలుదేరుతుంది. ఉమ్మడి కరీంనగర్? జిల్లాకు మొదట కోరుట్లలో రాత్రి 6.58 గంటలకు, జగిత్యాలకు రాత్రి 8.23, కరీంనగర్?కు 9.28 గంటలకు చేరుతుంది. ఒక్కో స్టేషన్?లో రెండు నిమిషాల పాటు ఆ రైలుకు హాల్టింగ్? కల్పించారు. రాత్రి 10 గంటలకు పెద్దపల్లికి చేరి, ఇక్కడ ఇంజిన్? మార్చుకుంటుంది. తిరిగి 10.25 గంటలకు బయలుదేరి జమ్మికుంటకు 10.53 గంటలకు వెళ్తుంది. మరుసటి రోజు ఆదివారం మధ్యాహ్నం 12.20 గంటలకు తిరుచానూర్? చేరుకుంటుంది. మళ్లీ తిరుగు ప్రయాణంలో ఆదివారం రాత్రి 7.45 గంటలకు స్టార్ట్? అవుతోంది. సోమవారం ఉదయం 7.58 గంటలకు జమ్మికుంటకు, 8.50 పెద్దపల్లికి, కరీంనగర్?కు 9.48, జగిత్యాల 10.48, కోరుట్ల 11.30 గంటలకు చేరుతోంది. ప్రత్యేక పుణ్యక్షేత్రాలు దర్శించుకునే అవకాశం : ఈ స్పెషల్? రైలు నాందేడ్?, నిజామాబాద్?, కామారెడ్డి, చర్లపల్లి, నల్గొండ, పిడుగురాళ్ల, నంద్యాల, ఎర్రగుంట్ల మార్గంలో నడవనున్నాయి. ఈ మార్గంలో ప్రయాణికుల ఆదరణ లభించకపోవడంతో నిజామాబాద్?-పెద్దపల్లి మార్గంలో నడిపిస్తున్నారు. ఈ ప్రత్యేక రైళ్లో ప్రయాణిస్తే బాసరలోని జ్ఞాన సరస్వతి, వరంగల్? భద్రకాళి, విజయవాడ కనకదుర్గ, శ్రీకాళహస్తి, తిరుపతి పుణ్యక్షేత్రాలతో పాటు కదిరిలో ప్రసిద్ధి చెందిన శ్రీలక్ష్మి నరసింహస్వామి ఆలయాలను దర్శించుకునే అవకాశముంటుంది. గతంలో పెద్దపల్లి దగ్గర్లో కాజీపేట-బల్లార్షా ప్రధాన రైలుమార్గం నుంచి పెద్దపల్లి-నిజామాబాద్? మార్గానికి నేరుగా అనుసంధానం చేసిన బైపాస్? రైలు మార్గం నిర్మాణంలో పలు సాంకేతిక లోపాలు వచ్చినట్లు ఆ శాఖ అధికారులు తెలిపారు. దీంతో రైళ్లు రద్దు అవుతున్నాయా అని అనుమానాలు వ్యక్తమయ్యాయి. కానీ ఈ నెల 9వ తేదీ నుంచి మళ్లీ రెగ్యులర్? రైలుగా అందుబాటులోకి రావడంతో భక్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



## నూతన ఎస్సై వెంకటేష్ గౌడ్‌కు సన్మానం

**టీ మీడియా, మే 2, పెబ్బేరు:** పెబ్బేరు పట్టణానికి ఇటీవల బదిలీపై వచ్చిన నూతన ఎస్సై వెంకటేష్గౌడ్‌ను స్థానిక మాజీసర్పంచులు, మాజీ ఎంపీటీసీలు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. పెబ్బేరు పోలీస్ స్టేషన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో ఎస్సై వెంకటేష్ గౌడ్‌కు శాలువా కప్పి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, సమాజంలో శాంతి భద్రతలను కాపాడుతూ న్యాయం వైపు కట్టుబడి పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ యాపర్ల విక్రమ్ గౌడ్, వెంకటాపూర్ దామోదర్ గౌడ్, గుమ్మడం తాండ మాజీ సర్పంచ్ రంగదాసు నాయక్, సుగూరు సర్పంచ్ యాదమ్మ, పరశురామ్ యాదవ్, వై శాఖాపూర్ మాజీ సర్పంచ్ మేకల రవికుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.




## కంకేర్‌లో ఐఈడీ పేలుడు

**-ముగ్గురు జవాన్లకు గాయాలు**

**టీ మీడియా, మే 2, కాంకేర్:** ఛత్తీస్‌గఢ్‌లోని కాంకేర్ జిల్లాలో శనివారం నాడు జరిగిన మందుపాతరల తొలగింపు ఆపరేషన్ సందర్భంగా, నక్సలైట్లు గతంలో అమర్చిన ఒక పేలుడు పదార్థం పేలిపోవడంతో, డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్ కు చెందిన ముగ్గురు జవాన్లు గాయపడ్డారని పోలీసులు తెలిపారు. మార్చి 31న రాష్ట్రం సాయుధ మావోయిస్టుల నుండి విముక్తమైనట్లు ప్రకటించినప్పటి నుండి, నక్సలైట్ కార్యకలాపాలకు సంబంధించిన మొదటి పేలుడు ఘటన ఇదే. నారాయణపూర్ జిల్లాను( నారాయణపూర్ జిల్లా) ఆనుకుని ఉన్న చోటేబేతియా పోలీస్ స్టేషన్ పరిధిలోని ఒక అటవీ ప్రాంతంలో ఈ పేలుడు సంభవించిందన అధికారులు తెలిపారు. గతంలో నక్సలైట్లు అమర్చిన ఐ ఇ డిలను గుర్తించి, వాటిని నిర్వీర్యం చేసే ఆపరేషన్‌ను బృందం చేపట్టింది.

## ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షల

**-ఫీజు గడువు పొడగింపు**




**టీ మీడియా ,మే 2, హైదరాబాద్ బ్యూరో :** రాష్ట్రంలో ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షల ఫీజు ( గడువును మరో రెండు రోజుల పాటు పొడిగించినట్లు ఇంటర్ బోర్డు అధికారులు వెల్లడించారు. ఈనెల 2 నుంచి 4వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు పొడిగించామని తెలిపారు. ఆలస్య రుసుం రూ. 3వేలతో పరీక్ష ఫీజు చెల్లించవచ్చని సూచించారు. రెగ్యులర్, ఫెయిలైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఐదుసార్లు విఫలం - ఆరోసారి విజయం



సాయి చైతన్య విద్యాభ్యాసం

- **ఆదిలాబాద్ ఏజెన్సీ టు కలెక్టర్ కొలువు**

**టీ మీడియా, మే 2, ఆదిలాబాద్ :** మారుమూల గిరిజన ప్రాంతం. అక్కడ చదువుకునే వారు అరుదు. ఆ యువకుడు మాత్రం ఉన్నత చదువులు చదివాడు. యూపీఎస్సీపై ఏమాత్రం అవగాహన లేకున్నా స్కూల్ టీచర్ ఇచ్చిన స్ఫూర్తితో యూపీఎస్సీకి సన్నద్ధమయ్యాడు. వరుసగా ఐదుసార్లు ఓటమి పలకరించినా వెనకడుగు వేయలేదు. సాధన మధ్యలో ఐఎఫ్ఎస్?కు అర్హత సాధించినా సెలవులు పెట్టి మరీ ఐఏఎస్?కు ప్రిపేర్ అయ్యాడు. ఫలితంగా 2025లో ఆలిండియా 68వ ర్యాంకు సాధించి కలెక్టర్ కలను సాకారం చేసుకున్నాడు ఆదిలాబాద్‌కు చెందిన సాయిచైతన్య.

**కలెక్టర్ చేతులమీదుగా అవార్డులు**

ఐఏఎస్ కావాలన్నది అతడి కల. అందుకోసం నిరంతర సాధన చేశాడు . వరుస పరాజయా లు ఎదురైనా వెనకడుగు వేయలేదు. మొక్కవోని దీక్షతో నిరంతరం కృషి చేశాడు. 4 సార్లు ఓటమి రుచి చూసి ఐదో ప్రయత్నంలో 2023లో ఆంధ్రప్రదేశ్ క్యాడర్‌కు చెందిన ఐఎఫ్ఎస్?కు ఎంపికయ్యాడు. అందులో చేరి కొంతకాలం సెలవు పెట్టి మళ్లీ యూపీఎస్సీ పరీక్షకు సన్నద్ధమయ్యాడు. ఫలితంగా 2025లో ఆలిండియా 68వ ర్యాంకు సాధించి ఐఏఎస్‌గా ఎంపికయ్యాడు. చిన్నప్పుడు కలెక్టర్ చేతులమీదుగా అవార్డులు అందుకోవాలనుకున్న కోరిక నుంచి నేడు ఏకంగా కలెక్టర్ అయ్యి ప్రతిభ చాటుకున్నాడు.

**సాయి చైతన్య విద్యాభ్యాసం**

ఈ యువకుడు సాయి చైతన్య. ఆదిలాబాద్ జిల్లాలోని పల్సి అనే తండా స్వస్థలం. తండ్రి గోవింద్‌రావు కానిస్టేబుల్, తల్లి కవిత ప్రభుత్వ టీచర్. వృత్తిరీత్యా ఉట్నూర్‌లో స్థిరపడ్డారు. అక్కడే సాయి చైతన్య ప్రాథమిక విద్య కొనసాగింది. కాగజ్‌నగర్‌లోని నవోదయ విద్యాలయలో పదోతరగతి చదివాడు. 2015లో హైదరాబాద్‌లో ఇంటర్, ఎన్?ఐటీ తిరుచ్చిలో బీటెక్ మెకానికల్ ఇంజినీరింగ్ పూర్తి చేశాడు.స్కూల్లో కలెక్టర్ చేతుల మీదుగా తోటి విద్యార్థులు అవార్డులు అందుకుంటుంటే, తానూ ఎందుకు కలెక్టర్ కాకూడదన్న టీచర్ మాట, ఇంజినీరింగ్ కాన్వొకేషన్‌కు గెస్ట్‌గా వచ్చిన ఐఏఎస్ సీనియర్ స్ఫూర్తి. ఆ రెండు సంఘటనలే అప్పటివరకు యూపీఎస్సీ అంటే ఏంటో కూడా తెలియని చైతన్యలో ఆలోచనను రేకెత్తించాయి. అవే అతడి జీవితాన్నిమలుపు తిప్పాయి. నేడు ఐఏఎస్‌గా ఎంపికయ్యేలా చేశాయి.

**క్రిష్ణగిరి జిల్లా శిక్షణ కలెక్టర్‌గా పోస్టింగ్**

చైతన్యకు ఈ విజయం అంత సులభంగా ఏం రాలేదు. 2019లో మొదలైన ప్రయాణం 2023 వరకు ఎన్నో సవాళ్లు విసిరింది. ఒకసారి ప్రిలిమ్స్, మరోసారి మెయిన్స్ చేజారింది, ఇంకోసారి ఇం టర్వ్యూ అడుగు దూరంలో ఆగిపోయింది. అయినా నిరాశ చెందలేదు. ప్రతి ఓటమి నుంచి పాఠం నేర్చుకున్నాడు. 2023లో ఐఎఫ్ఎస్‌కు ఎంపికైనా, లక్ష్యం ఐఏఎస్ మాత్రమేనని సెలవు పెట్టి మరీ చదివాడు. ఫలితంగా 2025లో ఆలిండియా 68వ ర్యాంకు సాధించాడు. ముస్సోరిలో ఏడాది శిక్షణ పూర్తి చేసుకుని తాజాగా తమిళనాడు కేడర్ కింద క్రిష్ణగిరి జిల్లా శిక్షణ కలెక్టర్‌గా పోస్టింగ్ పొందాడు.

**చైతన్య ప్రయాణం ఎంతో మందికి ప్రేరణ**

కుమారుడు చిన్ననాటి నుంచే చదువులో చురుగ్గా ఉండేవాడని, నేడు కలెక్టర్‌గా ఎంపికవ్వడం ఆనందంగా ఉందంటున్నారు చైతన్య తల్లిదండ్రులు. పట్టుదల ఉంటే గిరిజన బిడ్డ అయినా గల్లీ నుంచి దిల్లీకి ఎదగగలడని చాటిచెప్పిన సాయి చైతన్య ప్రయాణం ఎంతో మందికి ప్రేరణగా నిలుస్తోంది.

# అత్తను చంపిన అల్లుడు



- **హైదరాబాద్‌లో దారుణం**

**టీ మీడియా ,మే 2, హైదరాబాద్ బ్యూరో :**భార్య మీద కోపంతో ఓ వ్యక్తి అత్తను చంపేశాడు. బైక్‌పై వెళ్తుండగా హెలట?మట్‌తో తలపై కొట్టడంతో కిందపడి తీవ్రగాయాలపై అత్త మరణించింది. ఆ తర్వాత ఏమీ తెలియనట్లుగా ఫిట్స్ వచ్చి కిందపడటంతోనే ఈ ప్రమాదం జరిగిందని అందర్నీ నమ్మించే ప్రయత్నం చేశాడు. కానీ భార్యకు అనుమానం వచ్చి అక్కడి సీసీ ఫుటేజ్‌ను పరిశీలించగా అసలు విషయం వెలుగులోకి వచ్చింది.మేడ్చల్ జిల్లా చెంగిచర్ల ఆర్టీసీ కాలనీకి చెందిన కొల్ల అరుణ (39)కి ఇద్దరు కూతుళ్లు. చిన్న కుమార్తె కావ్య(19) గత ఏడాది కరీంనగర్ చందన్‌పూర్‌కు చెందిన కర్రు స్నేహిత్ (28)ను ప్రేమించి పెళ్లి చేసుకుంది. కానీ కొద్దిరోజులుగా వారికి మనస్పర్థలు ఏర్పడ్డాయి. ఈ క్రమంలోనే గత నెల 29వ తేదీన రాత్రి అరుణకు స్నేహిత్ ఫోన్ చేశాడు. 'నేను పెద్ద కంపెనీలో ఆఫీసర్‌ను. బాసాన్లు తోముకునే నీ కూతుర్ని పెళ్లి చేసుకున్నా.. కానీ నీ కూతురు చిన్న విషయాలకే అలుగుతుంది' అని కోప్పడ్డాడు. ఈ క్రమంలో ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగింది.ఆ మరుసటి రోజు మధ్యాహ్నం అరుణ దుకాణానికి వెళ్లి వస్తుండగా స్నేహిత్ ఆమెను బైక్‌పై ఎక్కించుకున్నాడు. కొద్దిసేపటికే కావ్యకు కాల్ చేసి.. అత్తమ్మ ఫిట్స్‌తో బండిపై నుంచి కిందపడిపోయింది. బలమైన దెబ్బలు తగలడంతో ఆస్పత్రికి తరలించానని చెప్పాడు. భర్త మాటలతో కంగారుపడిన కావ్య.. వెంటనే ఆస్పత్రికి చేరుకుంది. అదే రోజు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ అరుణ మరణించింది.అయితే అసలు ఏమైందని స్నేహిత్‌ను నిలదీసినప్పుడు అతని ప్రవర్తనలో తేడా ఉండటాన్ని కావ్య గమనించింది. దీంతో ఘటన జరిగిన చెంగిచర్ల ఆర్టీసీ కాలనీలోని హనుమాన్ ఆలయ సమీపంలో ఉన్న సీసీ ఫుటేజీలను పరిశీలించింది. అందులో అరుణతో స్నేహిత్ గొడవపడి హెల్మెట్‌తో బలంగా కొట్టడం.. ఆ దెబ్బకు బైక్‌పై నుంచి ఆమె కిందపడినట్లు స్పష్టంగా రికార్డయ్యింది. ఇదిలా ఉంటే దీంతో తన తల్లి మృతికి భర్తే కారణమని కావ్య పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. కాగా, ఈ హత్యకు సంబంధించిన సీసీ ఫుటేజ్ ఇప్పుడు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది.

## కూకట్‌పల్లిలో నవదంపతుల ఆత్మహత్య



**టీ మీడియా ,మే 2 , హైదరాబాద్ బ్యూరో :** కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం చోటుచేసుకుంది. కూకట్ పల్లిలో నవ దంపతులు ఆత్మహత్య చేసుకున్నారు. భర్త కార్తీక్ ఉరివేసుకుని, భార్య మంజుల విషం తాగి ప్రాణాలు తీసుకున్నారు. స్థానికుల సమాచారంతో ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు. అనంతరం వీరు ఎందుకు బలవన్మరణానికి పాల్పడ్డారనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## ఆర్టీసీ బస్సులో సీటు కోసం కొట్టుకున్న మహిళలు..

**-బాలిక పరిస్థితి విషమం**



**టీ మీడియా ,మే 2 , విజయనగరం :** ఆర్టీసీ బస్సులో సీటు కోసం తలెత్తిన వివాదంలో మహిళలు దారుణంగా కొట్టుకున్నారు. బాలికపై పలువురు మహిళలు మూకుమ్మడిగా దాడి చేశారు. ఈ ఘటనలో బాలిక స్పృహతప్పి పడిపోవడంతో ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఏపీలోని విజయనగరం జిల్లా బొబ్బిలి ఆర్టీసీ కాంప్లెక్స్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది. విశాఖపట్నానికి చెందిన బెజ్జుపల్లి భార్గవి (14) స్థానిక పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతోంది. రెండు రోజుల క్రితం తన తల్లి రాంబాయితో కలిసి బొబ్బిలి పట్టణంలోని మేనమామ శ్రీను ఇంటికి వచ్చింది. గొల్లపల్లిలో జరిగిన దాడితల్లి ఉత్సవాలు చూసుకుని గురువారం రాత్రి తిరుగు ప్రయాణంలో విశాఖకు వెళ్లే బస్సు ఎక్కింది.అయితే అప్పటికే నిరీక్షిస్తున్న చాలామంది మంది ప్రయాణికులు ఎక్కే ప్రయత్నం చేశారు. భార్గవి కూడా తొందరగా ఎక్కి ఒక సీటులో కూర్చోబోయింది. కానీ అప్పటికే ఎక్కి ఓ మహిళ ఆ బాలికను అడ్డుకుంది. తాను ముందే బ్యాగ్ వేశానని.. సీటు ఇవ్వాలని బాలిక కోరింది. కానీ సదరు మహిళ వినిపించుకోకుండా బాలికతో గొడవకు దిగింది. ఆమెతోపాటు వచ్చిన మహిళలు కూడా మూకుమ్మడిగా భార్గవిపై దాడి చేశారు. ఆ దాడిలో భార్గవి అక్కడే పడిపోయింది. దీంతో దాడి చేసిన మహిళలు అక్కడి నుంచి జారుకున్నారు.బాధితురాలి తల్లితో పాటు మరో ఇద్దరు అమ్మాయిలు ఉన్నప్పటికీ ఏమీ చేయలేకపోయారు. దాడి చేసిన మహిళలు జారుకోవడంతో స్పృహతప్పిన బాలికను స్థానిక సామాజిక ఆస్పత్రికి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అందించిన అనంతరం విజయనగరం జిల్లా ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం బాలిక పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది.

## దాడులు పెరిగాయ్ - అరెస్టులు తగ్గాయ్

- **ఇ డి వార్షిక లెక్కలు ఇవే**



**టీ మీడియా ,మే 2 , ఢిల్లీ బ్యూరో :** కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ రైడ్స్‌తో ముడిపడిన కీలక సమాచారం వెలుగులోకి వచ్చింది. 2025 - 2026 ఆర్థిక సంవత్సరంలో మనీలాండరింగ్ కేసులతో ముడిపడిన ఈడీ సోదాల సంఖ్య డబుల్ అయ్యి 2,892కు పెరగగా, అరెస్టులు మాత్రం 27 శాతం తగ్గి 156కు చేరాయి. ఇక దేశ చరిత్రలో మునుపెన్నడూ లేని రీతిలో అత్యంత భారీగా రూ.81వేల కోట్లకుపైగా విలువ చేసే ఆస్తులను ఈడీ అటాచ్ చేసింది. ఈడీ 2025 - 2026 వార్షిక నివేదికలో ఈ వివరాలను ప్రస్తావించారు. 2025 ఏప్రిల్ 1 నుంచి 2026 మార్చి 31 మధ్యకాలంలో తాము దర్యాప్తు చేసిన మనీలాండరింగ్ కేసులకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని ఇందులో పొందుపరిచారు.

**ఈడీ వార్షిక నివేదికలోని కీలక అంశాలివీ**

లి 2025-2026 ఆర్థిక సంవత్సరంలో మనీ లాండరింగ్ కేసుల్లో ఈడీ అధికారులు అత్యధికంగా 2,892 రైడ్స్ చేశారు. అంతకుముందు సంవత్సరంలో చేసిన రైడ్స్ సంఖ్య 1,491 మాత్రమే.2024 - 2025 ఆర్థిక సంవత్సరంలో మనీ లాండరింగ్ కేసుల్లో 214 మందిని ఈడీ అరెస్టు చేయగా, 2025-2026లో 156 మందిని అరెస్టు చేసింది. ఈ లెక్కన అరెస్టులు 27 శాతం తగ్గాయి. అంతక్రితం 2023 - 2024లో అత్యధికంగా 272 మంది ఈడీ అరెస్టు చేసింది.పక్కా ఆధారాలు లభించిన మనీ లాండరింగ్ కేసుల్లోనే అరెస్టులు చేస్తున్నామని, అందుకే అరెస్టులు తగ్గాయని వార్షిక నివేదికలో ఈడీ ప్రస్తావించింది.2025-2026లో తమ ఉన్నతాధికారుల నుంచి అందిన 712 ఆదేశాల అమలులో భాగంగానే రూ.81,422 కోట్ల విలువైన ఆస్తులను తాత్కాలికంగా అటాచ్‌మెంట్ చేశామని ఈడీ తెలిపింది. ఈ ఆర్థిక సంవత్సరంలో ఆస్తుల అటాచ్‌మెంట్‌లు 171 శాతం పెరిగాయని పేర్కొంది.2024 - 2025లో ఉన్నతాధికారులు జారీచేసిన 461 ఆదేశాల అమలులో భాగంగా రూ.30,036 కోట్లు విలువైన ఆస్తులను అటాచ్ చేశామని ఈడీ తెలిపింది.2025-2026లో రూ.32,678 కోట్లు విలువైన ఆస్తులను ఆయా కేసుల్లో మోసపోయిన వారు, బాధితుల కోసం ఈడీ పునరుద్ధరించింది. రిలీజైన ఈ ఆస్తుల్లో రూ.15,582 కోట్లు విలువైనవి పెర్ల్స్ అగ్రోటెక్ కార్పొరేషన్ లిమిటెడ్ తో ముడిపడిన పోంజీ కేసుకు సంబంధించినవే కావడం గమనార్హం. మనీలాండరింగ్ కేసుల బాధితుల్లో ఇళ్ల కొనుగోలుదారులు, బ్యాంకులు, ఇన్వెస్టర్లు ఉన్నారు. 2024-2025లో కేవలం రూ.15,263 కోట్ల ఆస్తులనే ఈడీ పునరుద్ధరించి బాధితులకు అందించింది.2025-2026లో రూ.15వేల కోట్లు విలువైన ఆస్తుల పునరుద్ధరణ లక్ష్యాన్నే ఈడీ పెట్టుకోగా, అంతకంటే రెట్టింపు రేంజులో పునరుద్ధరించడం గమనార్హం.

**ఈడీ కేసుల లైఫ్ సైకిల్ తగ్గుముఖం**


రైడ్స్ నిర్వహించే క్రమంలో తాము కేవలం ప్రత్యక్ష సోదాలపైనే ఆధారపడటం లేదని ఈడీ స్పష్టం చేసింది. రైడ్స్‌ను ఎదుర్కొనే వారి నుంచి లభ్యమయ్యే ఆర్థిక సమాచారాన్ని మూడు మార్గాల్లో తనిఖీ చేస్తున్నట్లు చెప్పింది. ఇందుకోసం వివిధ డేటాబేస్‌ల నుంచి కీలక సమాచారాలను సేకరిస్తున్నామని తెలిపింది. బ్లాక్ చైన్ అనలిటిక్స్ ద్వారా క్రిప్టో కరెన్సీ లావాదేవీల వివరాలనూ కూడగడుతున్నామని వెల్లడించింది. కార్పొరేట్, ఆస్తి వ్యవహారాలతో ముడిపడిన రికార్డులనూ లైవ్‌లో తనిఖీ చేస్తున్నామని పేర్కొంది.మనీ లాండరింగ్ కేసుల సమగ్ర సమాచారం ఉండబట్టే 2025-2026లో 812 ఛార్జ్‌షీట్‌లను కోర్టుల ఎదుట దాఖలు చేయగలిగామని ఈడీ చెప్పింది. అంతక్రితం ఆర్థిక సంవత్సరంలో 457 ఛార్జ్‌షీట్‌లనే దాఖలు చేసిన విషయాన్ని గుర్తుచేసింది.ఎఫ్ఐఆర్ నమోదు తేదీ నుంచి తుది తీర్పు వెలువడే వరకు ఉండే వ్యవధిని నిర్దిష్ట కేసుకు చెందిన లైఫ్ సైకిల్ అంటారు. మనీలాండరింగ్ కేసు దర్యాప్తును మొదలుపెట్టే ముందు ఎన్‌ఫోర్స్‌మెంట్ కేస్ ఇన్ఫర్మేషన్ రిపోర్ట్ (ఈసీఐఆర్ )ను ఈడీ నమోదు చేస్తుంది. ఈ విధంగా ఈసీఐఆర్ ప్రాతిపదికన నమోదైన మనీలాండరింగ్ కేసుల సంఖ్య 39 శాతం పెరిగి 1,080కి చేరింది. అంతక్రితం ఆర్థిక సంవత్సరంలో ఈసీఐఆర్‌లతో నమోదైన కేసుల సంఖ్య 775 మాత్రమే.

**విదేశాలకు ఈడీ విన్నపాల లెక్క ఇదీ**

మనీ లాండరింగ్ కేసుతో సంబంధాలున్న ఎవరైనా వ్యక్తి విదేశంలో ఉంటే, ఆ దేశంలోని కోర్టు ద్వారా అతడిని విచారణ పరిధిలోకి తీసుకొచ్చేందుకు లెటర్స్ రొగేటరీని ఈడీ వాడుకుంటుంది. ఇందులో భాగంగా కేసు దర్యాప్తులో న్యాయ సహాయాన్ని కోరుతూ భారత్‌లోని ఒక కోర్టు ద్వారా విదేశంలోని మరొక కోర్టుకు లెటర్స్ రొగేటరీ అనే విన్నపాన్ని పంపిస్తుంది. ఈ వ్యవహారం రెండు దేశాల కోర్టుల మధ్యే నడుస్తుంది.ఇక ఎంఎల్ఏటీ అంటే మ్యూచువల్ లీగల్ అసిస్టెన్స్ ట్రీటీ. నేర దర్యాప్తునకు సంబంధించిన కేసుల్లో సమాచారాన్ని, ఆధారాలను ఇచ్చి పుచ్చుకునేందుకు రెండు దేశాల మధ్య కుదిరిన ఒప్పందాన్ని ఎంఎల్ఏటీ అంటారు. దీని ద్వారా నేరగాళ్లను పట్టుకోవడంలో ఇరుదేశాలు నేరుగా సహాయ సహకారాలను అందించుకుంటాయి. వీటిలో అత్యధికంగా 69 విన్నపాలు (19.6 శాతం) యూఏఈలోనే పెండింగ్ దశలో ఉన్నాయి. సింగపూర్‌లో 55, యూకేలో 39, హాంకాంగ్‌లో 36, అమెరికాలో 26, స్విట్జర్లాండ్‌లో 23, మారిషస్‌లో 15 విన్నపాలు పెండింగ్‌లో ఉన్నాయి.2025-2026లో వివిధ దేశాల నుంచి ఈడీకి ఇలాంటి 246 విన్నపాలు అందాయి. వీటిలో అత్యధికంగా 79 విన్నపాలు (32.9 శాతం) యూకే నుంచి, సింగపూర్ నుంచి 33, అమెరికా నుంచి 32, ఫ్రాన్స్ నుంచి 7 విన్నపాలు అందాయి.

# ఒక్కసారిగా మోగిన మొబైల్స్

- **ఇకపై విపత్తు సమయాల్లో అలెర్ట్ మెసేజ్**
- **సెల్ బ్రాడ్‌కాస్ట్‌ను ప్రారంభించిన కేంద్రం**




**టీ మీడియా ,మే 2 , ఢిల్లీ బ్యూరో :** భవిష్యత్‌లో ప్రకృతి విపత్తులు సంభవిస్తే ప్రభావిత ప్రాంతాల పౌరులను కేంద్ర ప్రభుత్వం క్షణాల వ్యవధిలోనే అప్రమత్తం చేయనుంది. ఇందులో భాగంగా దేశవ్యాప్తంగా పూర్తి స్వదేశీ సాంకేతికతతో అభివృద్ధి చేసిన సెల్ బ్రాడ్‌కాస్ట్ అలర్ట్ సిస్టమ్‌ను ప్రారంభించింది. ఈ మేరకు శనివారం పరీక్షించింది. అందులో భాగంగా ప్రజల ఫోన్లకు డమ్మీ ఎమర్జెన్సీ మెసేజ్?ను పంపించింది.ఉదయం 11:46 నిమిషాలకు ఫోన్‌లకు పెద్ద శబ్దం లేదా వైబ్రేషన్?తో అత్యవసర హెచ్చరిక నోటిఫికేషన్ వచ్చింది. డిస్‌ప్లేపై అలర్ట్ మెసేజ్ ప్రత్యక్షమైంది. అయితే ఇది పరీక్ష మాత్రమేనని, ఎవరూ భయపడొద్దని అధికారులు ఆ సందేశంలోనే వివరించారు. ఈ సందేశం ఇంగ్లీష్, హిందీతో పాటు ప్రాంతీయ భాషల్లో కూడా వచ్చింది. అలర్ట్ మెసేజ్ వచ్చిన వారు భయపడాల్సిన అవసరం లేదని భారతీయ టెలీ కమ్యూనికేషన్ శాఖ ఎక్స్?లో పోస్ట్?సింది. 'మీ ఫోన్స్?కు ఏదైనా అలర్ట్ మెసేజ్? వస్తే ఆందోళన చెందవద్దు. విపత్తుల సమయంలో కచ్చితమైన సమాచారం సకాలంలో తెలిపేలా చేయడం కోసం చేపట్టిన అత్యవసర హెచ్చరిక వ్యవస్థ. దానిని పరీక్షించడంలో భాగంగానే వచ్చింది' అని డోంట్ పానిక్ అని వీడియోను పోస్ట్?చేసింది. అయితే ఈ ఎమర్జెన్సీ అలర్ట్ గురించి ముందుగానే మెసేజ్?లు వచ్చాయి. మే 2న హెచ్చరికలు వస్తాయని, ఎవరూ భయాందోళలను చెందాల్సిన అవసరం లేదని జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ వెల్లడించింది. ఎవరెవరు నిర్వహిస్తున్నారు. దీనిని టెలీ కమ్యూనికేషన్ శాఖ (డీఓటీ), జాతీయవిపత్తు నిర్వహణ సంస్థ(ఎన్?ఎంఏ) కలిసి ఈ వ్యవస్థను అభివృద్ధి చేశాయి. ఇది సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ టెలిమాటిక్స్ (సీ-డాట్) రూపొందించిన ' సాచెట్ ప్లాట్‌ఫామ్‌తో అనుసంధానించి ఉంది. సాధారణ ఎస్?ఎంఎస్?లతో పోలిస్తే సెల్? బ్రాడ్?కాస్ట్ హెచ్చరికలు ఒక ప్రాంతంలోని అన్ని మొబైల్‌లకు ఒకేసారి సందేశం చేరుతుంది. దీనివల్ల టెలికాం నెట్‌వర్క్‌లపై అధిక భారం పడకుండా వేగవంతమైన, విస్తృతమైన కవరేజ్ లభిస్తుంది. నెట్‌వర్క్ బిజీ అయినా కూడా పని చేస్తుంది. అత్యవసర పరిస్థితుల్లో ఈ టెక్నాలజీ ద్వారా వెంటనే హెచ్చరికలు అందించవచ్చు. భూకంపాలు, సునామీలు, మెరుపులు, గ్యాస్ లీకులు, రసాయన ప్రమాదాలు వంటి సమయాల్లో ప్రజలకు వేగంగా సమాచారం అందిస్తుంది.

**పలుమార్లు అలర్ట్ మెసేజ్**


వేర్వేరు మొబైల్ టవర్స్ ఈ వ్యవస్థను పరీక్షిస్తారు. అందువల్ల ఈ హెచ్చరికలు ఒకటి కంటే ఎక్కువసార్లు రావొచ్చని అధికారులు పేర్కొన్నారు. అలా వచ్చినప్పుడు ఎవరూ స్పందించాల్సిన అవసరం లేదని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ సందేశాన్ని అందుకున్న ఎవరూ స్పందించాల్సిన అవసరం లేదని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇది కేవలం దేశవ్యాప్తంగా అమలు చేయనున్న ఆధునిక విపత్తు హెచ్చరిక వ్యవస్థకు సంబంధించిన పరీక్ష మాత్రమే. టెస్టింగ్ పూర్తయ్యాక, ఈ వ్యవస్థ అధికారికంగా ప్రారంభమవుతుంది. అప్పుడు నిజమైన విపత్తుల సమయంలో కేవలం కొన్ని సెకన్లలోనే ప్రభావిత ప్రాంతంలోని ప్రజలకు హెచ్చరికలు చేరతాయి. అయితే గతంలో కూడా ఈ అలర్ట్ మెసేజ్?లు వచ్చాయి. 2023 సెప్టెంబర్? 21వ తేదీన పాన్ ఇండియా ఎమర్జెన్సీ అలర్ట్ సిస్టమ్ పేరిట మెసేజ్?లు పంపించింది. అప్పుడు కూడా అలర్ట్ మెసేజ్?లని, వాటిని పట్టించుకోవద్దంటూ తెలిపింది.

**ఎలా ఆన్/ఆఫ్ చేయాలి?**

సెల్ బ్రాడ్‌కాస్ట్ టెస్ట్ అలర్ట్‌లు ఎనేబుల్ చేయబడిన మొబైల్ ఫోన్‌లలో మాత్రమే టెస్ట్ సందేశాలు అందుతాయి. వినియోగదారులు ఈ సెట్టింగ్‌లను ఈ విధంగా మార్చుకోవచ్చు: సెట్టింగ్స్, ఆ తర్వాత సేఫ్టీ అండ్ ఎమర్జెన్సీ, ఆ తర్వాత వైర్‌లెస్ ఎమర్జెన్సీ అలర్ట్స్, ఆ తర్వాత టెస్ట్ అలర్ట్స్ లోకి వెళ్లి ఈ అలర్ట్‌లను ఆన్? లేదా ఆఫ్? చేయొచ్చు.

# టీటీడీ బోర్డును సంస్కరించాల్సిందే

- **విశ్రాంత ఐఏఎస్ దినేశ్‌కుమార్**
- **కమిషన్ సిఫార్సులు**



**టీ మీడియా ,మే 2 , తిరుపతి :** తిరుమల తిరుపతి దేవస్థానంలో నిపుణులను సభ్యులుగా నియమించి పాలన, వ్యవస్థాగత, నిర్మాణాత్మక సంస్కరణలు చేపట్టాలని విశ్రాంత ఐఏఎస్? దినేశ్?కుమార్ కమిషన్ సిఫార్సులు చేసింది. టీటీడీ బోర్డుకు ప్రత్యేక ఆహ్వానితులు వద్దని, ఇది ప్రజా సంబంధ మతపరమైన సంస్థగా ఉండాలని అభిప్రాయం వ్యక్తం చేసింది. కొనుగోళ్లు, నాణ్యత తనిఖీలు, ఫిర్యాదుల విభాగాలు ఉండాలని టెండర్ వ్యవస్థను సంస్కరించాలని కీలక సూచనలు చేసింది.

**సవరించిన చట్టాన్ని రద్దు చేయాలి**

తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డును సంస్కరించాలని విశ్రాంత ఐఏఎస్ అధికారి దినేశ్?కుమార్‌తో నియమించిన ఏకసభ్య కమిషన్, ప్రభుత్వానికి సిఫార్సులు చేసింది. టీటీడీ బోర్డుకు సలహాలు ఇచ్చేలా ప్రత్యేక ఆహ్వానితులుగా అనేక మందిని నియమిస్తున్నారని, ఇందుకోసం 2023లో చట్టాన్ని మార్పు చేశారని తెలిపింది. సవరించిన చట్టాన్ని రద్దు చేయాలని కమిషన్ సూచించింది. పాలనాపరమైన, నిర్మాణాత్మక, వ్యవస్థాగత సంస్కరణలు చేపట్టాలని అభిప్రాయం వ్యక్తం చేసింది. నెయ్యి కల్తీ వ్యవహారంపై సిట్ ఇచ్చిన నివేదికను అధ్యయనం చేసి అవసరమైన చర్యలను సిఫార్సు చేయాలంటూ రాష్ట్ర ప్రభుత్వం కమిషన్‌ను నియమించింది. ఈ మేరకు దినేశ్?కుమార్ కమిషన్ పలు సిఫార్సులను సూచించింది.నెయ్యి కల్తీ వ్యవహారంలో టీటీడీ బోర్డు పర్యవేక్షణ, పాలన తీరు ఆందోళన కలిగించిందని, బోర్డులో నిర్మాణాత్మక మార్పులు చేయాలని కమిషన్ అభిప్రాయం వెల్లడించింది. అసలు చట్టం 1987లోని 30 విభాగం సెక్షన్ 97కు 2023లో మార్పులు చేసి సుమారు 55 మంది ప్రత్యేక ఆహ్వానితులను నియమిస్తున్నారని, ఈ నియామకాలకు అవకాశం కల్పించే 2023 చట్టం 1లోని సెక్షన్ 97 సబ్ సెక్షన్-జ, సెక్షన్ 97 సబ్ సెక్షన్-ఞలను శాశ్వతంగా రద్దు చేయాలని కమిటీ సూచించింది. టీటీడీ ప్రొఫెషనల్‌గా పాలనా వ్యవహారాలు నిర్వర్తించే ఒక పబ్లిక్ మతపరమైన సంస్థగా ఉండాలని, బోర్డులో అవసరమైన నిపుణులు ఉండాలని, మెరుగైన నిర్ణయాలకు వీలుగా వీరు సంబంధిత ఉప కమిటీల్లోనూ భాగంగా కావాలని సూచనలు చేసింది. విధాన రూపకల్పన, కార్యనిర్వహణ మధ్య బలమైన వారధి ఉండేలా దేవదాయశాఖ కమిషనర్ స్థానంలో ఆలయ వ్యవహారాల ఇన్‌ఛార్జిగా ఉన్న ఈవో లేదా జేఈవోను బోర్డులో ఎక్స్ అఫీషియో సభ్యుడిగా నియమించవచ్చని సలహా ఇచ్చింది. కంపెనీల చట్టం 2013లోని సెక్షన్ 166 తరహాలో బోర్డు బాధ్యతలు, విధులు నిర్వహించే విధానాన్ని ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవచ్చని వెల్లడించింది.

**సరైన యంత్రాంగం ఏర్పాటు**

బోర్డు నిర్ణయాలు సవ్యంగా అమలయ్యేలా మేనేజ్‌మెంట్ కమిటీ అవసరమని దశల వారీగా నిర్ణయాలు అమల్లోకి తేవాలని కమిషన్ స్పష్టం చేసింది. పాలనాపరమైన ఆదేశాలు జారీ చేయాలని సమన్వయ లోపాలను నిరోధించగలగాలని పేర్కొంది. వీటిలో అడ్డంకులను మేనేజ్‌మెంట్ కమిటీ పరిష్కరించాలని సూచించింది. తాజా ఘటనల్లో విజిలెన్స్ విభాగం లోపం స్పష్టమైందని, మోసాలు, లోపాలు ఎక్కడున్నా గుర్తించేలా ఆ విభాగం ఉండాలని అభిప్రాయం వ్యక్తం చేసింది. ఈ నివేదికలోని అంశాలను పరిశీలించి సదరు విభాగం తమ విధులను పునఃసమీక్షించుకోవాలని పర్యవేక్షణ మెరుగుపరుచుకునేలా సరైన యంత్రాంగాన్ని ఏర్పాటు చేసుకోవాలని కమిషన్ సూచనలు చేసింది.

**ప్రొక్యూర్‌మెంట్ మాన్యువల్**

కొనుగోలు విభాగాన్ని బలోపేతం చేయటం సహా టీటీడీలో అన్ని ఆలయాలకు అవసరమైన కొనుగోళ్లు ఈ విభాగం బాధ్యతని కమిషన్ పేర్కొంది. ఇందుకు ఏడాదికి బడ్జెట్ 618 కోట్లుగా అంచనా వేసింది. అందువల్ల కొనుగోళ్లు, నిల్వలు, నాణ్యత, తనిఖీ, పర్యవేక్షణ స్థానాల్లోని అధికారులు, కమిటీ సభ్యుల పాత్రను, బాధ్యతలను నిర్దేశిస్తూ 'ప్రొక్యూర్‌మెంట్ మాన్యువల్' రూపొందించాలని, నైపుణ్యం, అనుభవమున్న జనరల్ మేనేజర్‌కు ఈ విభాగం అప్పగించాలని సూచించింది. డెయిరీల సాంకేతిక అంచనాకు, ప్లాంట్ల తనిఖీలకు నిపుణుడిని నియమించాలని,ప్రొక్యూర్‌మెంట్ విభాగం కొనుగోళ్ల కోసం ఈ పోర్టల్‌ను అభివృద్ధి చేయటంతో పాటు విక్రేతల ప్యానెల్ ఏర్పాటు చేయాలని అభిప్రాయం వ్యక్తం చేసింది. నిజమైన నెయ్యి ఉత్పత్తిదారులే పాల్గొనేలా టెండర్ నిబంధనలు కఠినంగా రూపొందించాలని, సాంకేతిక బిడ్‌ను అంతర్గత, బయటి నిపుణులతో కూడిన సాంకేతిక మదింపు కమిటీ అంచనా వేయాలని స్పష్టం చేసింది. అర్హత సాధించిన ప్రతి డెయిరీని ప్లాంట్ తనిఖీ కమిటీ క్షుణ్ణంగా తనిఖీ చేయాల్సి ఉందని, నెయ్యి నాణ్యతను తనిఖీ చేసే విభాగ లోపాలను ప్రొక్యూర్‌మెంట్ విభాగానికి తెలియజేయడంతో పాటు సీనియర్ మేనేజ్‌మెంట్‌కూ నివేదించాలని కమిషన్ పేర్కొంది.

**క్లాజులు మార్చాలని కమిషన్ అభిప్రాయం**

నెయ్యి కొనుగోలుకు ఎల్-1 విధానం నుంచి నాణ్యత, ధర ఆధారిత ఎంపిక విధానానికి మారాలని, టెండర్ విధానంలో ఏకపక్షంగా ఉన్న క్లాజులు మార్చాలని కమిషన్ అభిప్రాయం వ్యక్తం చేసింది. డెయిరీ అక్రమాలకు పాల్పడినట్లు తేలితే వారిని 2 నుంచి 3 ఏళ్ల పాటు నిషేధించాలని కమిషన్ పేర్కొంది. టీటీడీలో నెయ్యితో సహా అన్ని ఆహార పదార్థాలకు కచ్చితమైన ప్రయోగశాల పరీక్షలు అవసరమని, నేరుగా ఈవో, జేఈవోలకు నివేదిక ఇచ్చేలా నాణ్యత నియంత్రణ విభాగం అందుబాటులో ఉండాలని అభిప్రాయం వ్యక్తం చేసింది. క్రమం తప్పకుండా ల్యాబ్‌లలో పరీక్షించాలని, నాణ్యత తనిఖీ కోసం నెయ్యి నమూనాలు సేకరించేందుకు ఒక కమిటీ ఉండాలని పేర్కొంది. సరఫరాదారు ఇచ్చిన నివేదికను ఈ నివేదికలతో సరిపోల్చాలని టీటీడీ ఈవో నామినేట్ చేసిన బయటి నిపుణులతో కూడిన ఆడిట్ బృందం ఎప్పటికప్పుడు ప్రయోగశాలను ఆడిట్ చేయాలని సూచనలు చేసింది.ఆహార భద్రతను పర్యవేక్షించే విభాగాన్ని ఏర్పాటు చేయటం సహా ల్యాబ్‌కు ఎవరైతే అధిపతి ఉంటారో ఆయనే దీనికీ నేతృత్వం వహించాలని పేర్కొంది. ఈ విభాగం ఎప్పటికప్పుడు వంటశాలలు, నిల్వ సౌకర్యాలు తదితరాలన్నీ తనిఖీలు చేయటంతో పాటు సమాచారం బహిర్గతం చేయాలని స్పష్టం చేసింది. తిరుమల తిరుపతి దేవస్థానంపై ప్రజల్లో విశ్వాసం పెంపొందించేందుకు బహిరంగ ప్రకటనల విధానం అనుసరించాలని, నెయ్యి పరీక్షల నివేదికలు వెబ్‌సైట్‌లో పెట్టాలని సూచించింది. ఇటీవల నెయ్యి కల్తీ వ్యవహారంలో నిపుణుల ఎంపికకు నిర్దుష్ట విధానం లేదని తేలిన విషయాన్ని కమిషన్ ప్రస్తావించింది. నిపుణుల నియామకానికి అగ్రశ్రేణి పరిశోధనా సంస్థలకు లేఖలు రాయాలని, నియామకాలకు ప్రామాణిక ఆపరేటింగ్ విధానం రూపొందించాలని పేర్కొంది. లడ్డూ ప్యాకేజింగు, పంపిణీనీ మెరుగుపరచటం సహా టీటీడీలో ఫిర్యాదుల స్వీకరణ వ్యవస్థను మెరుగుపరచాలని దినేశ్?కుమార్? కమిషన్ సిఫార్సులు చేసింది.

# ఏఐ ఫొటోలు, ఫోర్జరీ సంతకాలతో

- **భూమిని అమ్మేసిన భూభారతి ఆపరేటర్**



**టీ మీడియా ,మే 2, హైదరాబాద్ బ్యూరో :** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకొచ్చిన భూ భారతిలో లోపాలు మరోసారి బహిర్గతమయ్యాయి. తీవ్ర అనారోగ్యంతో మంచానికి పరిమితమైన ఓ భూయజమానికి తెలియకుండా ఏఐ ఫొటోలు, ఫోర్జరీ సంతకాలతో ఇతరుల పేరిట భూమిని రిజిస్టర్ చేసిన ఘటన సిద్దిపేట జిల్లాలో వెలుగులోకి వచ్చింది. బోన్ క్యాన్సర్‌తో బాధపడుతున్న బాధితుడిని ఈ మోసం మరింత దెబ్బతీయగా.. ఆ కుటుంబం తీవ్ర ఆవేదనలో మునిగిపోయింది.సిద్దిపేట రూరల్ మండలం రాఘవాపూర్ గ్రామానికి చెందిన గ్యార మల్లేశ్ గత రెండేళ్లుగా బోన్ క్యాన్సర్‌తో బాధపడుతున్నారు. కీమోథెరపీకి కూడా శరీరం సహకరించకపోవడంతో మంచానికే పరిమితం చేశాడు. అయితే 2023లో సిద్దిపేట జిల్లా వర్గల మండలం గౌరారంలో శ్రీమంతుల రామచంద్రం అనే వ్యక్తి నుంచి మల్లేశ్ ఎకరం భూమిని కొనుగోలు చేశాడు. అయితే ఆ భూమిని తాజాగా మల్లేశ్‌కు తెలియకుండానే వేరేవారి పేర్ల మీదకు రిజిస్టర్ చేయించారు.మార్చి 4వ తేదీన మల్లేశ్ సంతకం లేకుండా, ఫొటో దిగకుండానే టి.అభిలాష్ అనే వ్యక్తి పేరిట అతని భూమిని భూ భారతి ఆపరేటర్ శ్రీనివాస్ రెడ్డి రిజిస్టర్ చేశాడు. అనంతరం అభిలాష్ పేరు నుంచి మార్చి 10వ తేదీన రేణుజ అనే మహిళ పేరు మీదకు మరోసారి రిజిస్టర్ చేయించాడు. అయితే క్యాన్సర్ చికిత్స కోసం మల్లేశ్ కుటుంబసభ్యులు ఈ ఎకరం భూమిని అమ్మాలని ప్రయత్నించడంతో ఈ ఉదంతం వెలుగులోకి వచ్చింది.కాగా, ఏఐ సాయంతో సంతకాలు ఫోర్జరీ చేసి, ఫొటోలు సృష్టించి అక్రమ రిజిస్ట్రేషన్ చేసినట్లు గుర్తించారు. దీంతో బాధితుడు మల్లేశ్, అతని కుటుంబసభ్యులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తన వైద్యానికి ఇప్పటికే రూ.40 లక్షల వరకు ఖర్చు అయ్యిందని.. ఆ భూమిని అమ్మకపోతే తాను బతకనని కన్నీళు పెట్టుకున్నాడు. దయచేసి ప్రభుత్వ పెద్దలు జోక్యం చేసుకుని సహాయం చేయాలని వేడుకున్నాడు.